నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

గురువారం 5 అక్టోబర్ 2023
THURSDAY, OCTOBER 5, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12



హుస్నాబాద్ మండలం జిల్లెలగడ్డలో బాలుర గురుకుల పాఠశాల అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి సత్యవతిరాథోడ్, ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

# స్వరాష్ట్రంలో గిరిజనులకు పెద్దపీట

- గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన సీఎం కేసీఆర్
- మోసపూరిత మాటలు చెప్పే కాంగ్రెస్, బీజేపీ నాయకులను నమ్మొద్దు
- మూడోసారి సీఎంగా కేసీఆర్, హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను గెలిపించుకోవాలి
- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్
- రూ.51కోట్లతో గిరిజన తండాలకు రోడ్లు
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- అక్కన్నపేట, హుస్నాబాద్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి

సెంటర్‌స్ప్రెడ్‌లో..

సమైక్య రాష్ట్రంలో తండాలు, గిరిజనులను పట్టించుకున్న పాపాన పోలేదని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల్లో బుధవారం ఆమె పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జరిగిన బంజారా ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి సొంతంగా పరిపాలన చేసుకునే అవకాశాన్ని సీఎం కేసీఆర్ కల్పించారన్నారు. గతంలో 263 ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలు ఉంటే, తెలంగాణ వచ్చిన తర్వాత 1,008కు పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2వేలకు పెంచడంతో వృద్ధులు, దివ్యాంగులు ఎవరిపై ఆధారపడకుండా జీవనం సాగిస్తున్నారని గుర్తుచేశారు. ప్రతి గిరిజన తండాకు తారురోడ్డు నిర్మాణం జరిగేలా కృషి చేస్తామన్నారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత కరెంట్, పంట రుణమాఫీతో గిరిజన రైతులు సంతోషంగా ఉన్నారని, కల్యాణలక్ష్మి నిరుపేదలకు వరంగా మారిందని పేర్కొన్నారు.

*-హుస్నాబాద్, అక్టోబర్ 4*



అక్కన్నపేటలో గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్



దుబ్బాక టౌన్: బక్కి వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, టీఎస్‌ఎంఎస్‌ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్

# బాధ్యతల స్వీకరణ

- ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బక్కి వెంకటయ్య
- హైదరాబాద్‌లో బాధ్యతల స్వీకరణ
- శుభాకాంక్షలు తెలిపిన మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు
- దుబ్బాక నుంచి భారీగా తరలివెళ్లిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు

8

